# ఈదమ్మ ఆలయం..అత్యద్భుతం

- ఎమ్మెల్యే బీరం సొంత ఖర్చు రూ.కోటితో పూర్తికావచ్చిన పనులు
- శిల్పులతో తుది మెరుగులు దిద్దుకుంటున్న ఆలయ గోపురం
- తమిళ నాడుకు చెందిన 16మందితో పునర్నిర్మాణం
- మహాబలిపురం కృష్ణశిలతో చెక్కిన ఈదమ్మ తల్లి విగ్రహం



ఎమ్మెల్యే బీరం సొంత ఖర్చులతో పూర్తికావస్తున్న ఈదమ్మ ఆలయం

కొల్లాపూర్, నవంబర్ 5: దైవ్యభక్తిని కొలిచే హర్షవర్ధన్‌రెడ్డి తన సొంతం ఖర్చు సుమారు రూ.కోటితో కొల్లాపూర్ ఈదమ్మ ఆలయం అత్యద్భుతంగా రూపుదిద్దుకుంటూ పూర్తికావచ్చింది. పట్టణానికి తూర్పున ఎల్లూరు రహదారి పక్కన వ్యవసాయ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల కింద టచిన్నపాటి గుడిలో ఈదమ్మ తల్లి కొలువై భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ఆరాధించేవారు. ప్రతిఏడాది మార్చిలో నెల రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. 2022 మార్చినెలలో ఈదమ్మ తల్లి షిడే ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గుడి పునర్మిర్మాణం చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విన్నవించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నెల రోజుల తర్వాత శిథిలమైన ఈదమ్మగుడిని తొలగించారు. పాత గర్భగుడి చుట్టూ ఆరు గజాల లోతు నుంచి జేసీబీతో పునాది తవ్వించి నూతనంగా పునర్నిర్మాణం చేపట్టారు. గర్భగుడి దర్వాజ. గుడి నిర్మాణానికి కావాల్సిన శిల్పుల చేత వివిధ బంగిమలతో చెక్కిన రాతిస్తంభాలను కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. గతేడాదిలో గర్భగుడి దర్వాజ ప్రతిష్ఠను వేదపండితులతో ఎమ్మెల్యే బీరం దంపతులు పాల్గొని పూజాకార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

**16పిల్లర్లతో ఆలయ నిర్మాణం**

16 పిల్లర్లతో ఈదమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టారు. ఈ ఆలయం నిర్మాణానికి తమిళనాడు నుంచి 16మంది శిల్ప నైపుణ్యులను రప్పించి నిరంతరం గుడినిర్మాణంలో నిమగ్నమయ్యారు. ఆలయ పూజారి కుర్మయ్య పర్యవేక్షణలో పనులు అంతిమ దశకు చేరుకున్నాయి. 38పీట్ల ఎత్తున గాలిగోపురం పనులు పూర్తికాగా.. దాని పైభాగంలో వివిధ బంగిమలతో ఆలయం ప్రాచీన కట్టడాలను పోలినట్టు ఉండటం విశేషం.ఎంతో అనుభవజ్ఞులైన శిల్పులతో ఆలయ గోపురంపై శిల్ప సంపద ఉట్టిపడేలా వివిధ బంగిమలను తీర్చిదిద్దుతున్నారు.



స్తంభాలపై శిల్పులు తీర్చిదిద్దిన శిల్ప నైపుణ్యం

**కృష్ణశిలతో అమ్మవారి విగ్రహాలు తయారీ**

తమిళనాడులోని మహాబలిపురంలో ఎంతో విశిష్టమైన కృష్ణశిలతో శిల్పులు చెక్కిన 4పీట్ల 9ఇంచుల ఎత్తుగల ఈదమ్మ తల్లి విగ్రహం, ఇదే రకం శిలతో 3పీట్ల ఎత్తుగల ఈదమ్ముడు, రెండున్నర పీట్ల ఎల్లమ్మ దేవత విగ్రహాలను తయారు చేయించారు. ఇప్పటికే 80శాతం పనులు పూర్తికాగా.. రూ.85లక్షల వరకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వెచ్చించారు. మరో 15రోజుల్లో ఆలయం పునర్నిర్మాణం పనులన్నీ పూర్తికానున్నాయి. ఆ తర్వాత నూతన ఆలయంలో వేదపండితులతో విగ్రహాలకు జీవప్రతిష్ట, ప్రారంభోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే బీరం ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఏదీఏమైనప్పటికీ ఎమ్మెల్యే బీరం ఏదైవ్యకార్యం తలచినా అది ప్రజల హృదయాల్లో కలకాలం ఉండేలా చూడడం ఆయన నైజం.

# ఉపశమనం




- 80ఏండ్లు దాటితే ఇంటివద్దనే ఓటింగ్
- ఫారం-12డీతో ఎన్నికల సంఘం వెసులుబాటు
- తొలిసారి వయోభారం, దివ్యాంగులకు అవకాశం
- అలంపూర్ నియోజకవర్గంలో 1,865మంది ఓటర్లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

అలంపూర్, నవంబర్ 5: వయో భారంతో ఆరోగ్యం సహకరించని వారు, మంచం మీద నుంచి బయటకు రాలేని దివ్యాంగుల కోసం గతంలో లేనివిధంగా ఎన్నికల సంఘం ఓ బెస్ట్ ఆఫర్‌ను తీసుకొచ్చింది. దీంతో ఇంటి వద్ద నుంచే ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించింది.ఎన్నికల కోడ్ వెలువడిన నాటి నుంచి ఏపి, కర్ణాటక సరిహద్దు బార్డర్‌లోని జోగుళాంబ గద్వాల జిల్లాలో అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల్లో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) పర్యవేక్షించి అమలును పక్కాగా చేస్తూన్నారు.

**వయో భారం ఓటర్లకు ఉపశమనం**

ఎన్నికల సంఘం తీసు కున్న నూతన నిర్ణయంతో నియోజకవర్గంలో 80ఏండ్లు పైబడిన 8శాతం ఓటర్లకు ఉపశమనం కలుగుతుంది. వారంతా స్వేచ్ఛాయుత వాతావరణం లో స్వతంత్రంగా ఓటు హక్కు ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. వయో వృద్ధులు, శారీరక వైకల్యం కలిగిన దివ్యాంగులు, కోవిడ్ ప్రభావంతో లేవలేని స్థితిలో మంచాన పడిన ఓటర్లకు వారి ఇంటి వద్ద నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిన విషయం విధితమే.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఆ మినహాయింపునకు అర్హులైన వారిని గుర్తించే చర్యలను క్షేత్ర స్థాయి లో చేపట్టనున్నారు. తాజాగా విడుదలైన తుది ఓటరు జాబితా ప్రకారంపై మూడు మినహాయింపులతో సుమారు 1,865మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కొత్త జాబితా ప్రకారం నేటివరకు నియోజకవర్గంలో మొత్తం 2,36,076 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారిలో పురుషులు 1,16,989 కాగా మహిళా ఓటర్లు 1,19,080 మంది, ట్రాన్స్‌జెండర్లు ఏడుగురు ఉన్నారు.

**వివరాల సేకరణలో బీఎల్వోలు**

ఇంటి వద్ద నుంచి ఫారం 12డీ వినియోగించుకునే ఓటరు జాబితా ను క్షేత్ర స్థాయిలో బిఎల్వోలు సేకరించే పనిలో ఉన్నా రు. ఓటరు పూర్తిస్థాయి వివరాలతో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటామన్న అంగీకార పత్రాన్ని సేకరించరిస్తున్నారు. నిబంధనల మేరకు ఓటు హక్కు ను వినియోగించునే వారు ఫారం-12డీ అందించా ల్సి ఉంటుంది. లేనిపక్షంలో యథావిధిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లు పోలింగ్‌కు మూ డు రోజులు ముందే ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుంది. ఫాం 12 డీ ద్వారా దరకాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు పోలింగ్ అధికారులు రెండు దఫాలుగా మాత్రమే వెళతారు. మూడోసారి వెళ్లే అవకాశం ఉండదు. కాబట్టి ఒకసారి వీలు పడకుంటే రెండోసారైనా ఇంటి వద్దే ఓటు వేయవచ్చు. ఈ ప్రక్రియలో ఇద్దరు పోలింగ్ సిబ్బంది, ఒక పోలీస్, కెమెరామెన్ ఉంటారు. ఓటుహక్కు వినియోగ తతంగాన్ని,ఆ ప్రాంతాన్ని మొత్తం వీడియో తీస్తారు. తొలిసారిగా ఈ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించినందులకు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించేందుకు నియోజకవర్గ ఆర్వో ఆధ్వర్యంలో ఏఆర్వోలు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు అవసరమైన సిబ్బందిని త్వరలో నియమించనున్నారు.

# కృష్ణానదిలో మునిగి విద్యార్థి మృతి

కృష్ణ, నవంబర్ 5: కృష్ణానదిలో మునిగి విద్యార్థి మృతిచెందిన ఘటన మండలంలోని ముడుమాలలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కర్ణాటకలోని రాయచూర్ జిల్లాకు చెందిన అభిషేక్(14) కరాటే టీచర్‌తో కలిసి కొంత మంది విద్యార్థులతో మండలంలోని ముడుమాలకు పిక్‌నిక్ వచ్చారు. విద్యార్థులతో వాలీబాల్ ఆడుతుండగా.. నీటిలో బాలు పడింది. దీంతో బాల్‌ను తెచ్చేందుకు ముగ్గురు నీటిలోకి విద్యార్థులు వెళ్లారు. ఇద్దరి విద్యార్థులను తోటి విద్యార్థులు కాపాడగా.. అభిషేక్ లోతు ఎక్కువగా ఉండడంతో మునిగి పోవడంతో వరదకు కొట్టుకు పోవడంతో కాపాడలేక పోయారు. స్థానికులు అక్కడ వెతకగా.. రెండు గంటల తర్వాత మృతదేహాన్ని వెలికి తీశారు.ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ దవాఖానకు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



నీటిలో మునిగి చనిపోయిన అభిషేక్

# సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే బీరంను గెలిపిస్తాయి

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

పెంట్లవెల్లి, నవంబర్ 5: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు పేర్కొన్నారు. ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రతిగడపకు వెళ్లి వివరించి కారుగుర్తుపై ఓటు వేయించేలా.. కృషి చేయాలన్నారు. 70ఏండ్లుగా జరగని అభివృద్ధిని కేవలం 10ఏండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని, అదేవిధంగా ఎమ్మెల్యేగా గెలిచిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనబడుతున్నదన్ని, మరిత అభివృద్ధి చేసుకోవడానికి మరోమారు ఎమ్మెల్యే బీరంను ఆశ్వీరదించాలని, ఇందుకు ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మతీన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, విండో చైర్మన్ విజయరామారావు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.



పెంట్లవెల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలతో మాట్లాతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

# బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్

- ముగ్గురు మైనర్లకు గాయాలు

ఆత్మకూరు, నవంబర్ 5: మోటర్‌బైక్‌ను ట్రాక్టర్ ఢీక్కొన్న ఘటనలో ముగ్గురు మైనర్ బాలురలు గాయపడిన సంఘటన ఆత్మకూరులో చోటుచేసుకుంది. మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన ఊరవాయి రాములు కుమారుడు శివ(17), చిన్న కుంటన్న కుమారుడు చంద్రాయుడు (14), బోయ కురుమన్న కుమారుడు చరణ్(14)లు ఆత్మకూరు నుంచి బైక్‌పై స్వగ్రామం గుంటిపల్లికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆత్మకూర్‌కు చెందిన సర్వారెడ్డి ట్రాక్టర్ ఢీక్కొన్ని ముగ్గురు బాలురలు తీవ్రంగా గాయపడ్డారు. మోటర్‌బైక్ నడుపుతున్న శివ కుకాలు విరుగగా మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి సిఫారస్సు చేశారు. చంద్రాయుడు, చరణ్‌లు ఆత్మకూరు సర్కారు దవఖానాలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు.

# చెరువులోపడి తల్లి, కూతురుమృతి

నాగర్‌కర్నూల్, నవంబర్ 5: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలులో ఆదివారం విషాదం చోటుచేసుకున్నది. నాగనూలుకు చెందిన నారమ్మ(58), ఆమె కూతురు సైదమ్మ(37) తల్లీకూతురు గ్రామ సమీపంలోని చెరువులో శనివారం బట్టలు ఉతకడానికి వెళ్లారు. ఈ క్రమంలో సైదమ్మ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతుండగా గమనించిన తల్లి కాపాడేందుకు నీటిలోకి జారుకోవడతో ఇరువురు నీటిలో మునిగిపోయారు. గమనించిన చుట్టుపక్కల వారు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఎంతవెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం వల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# శబరికి ప్రత్యేక బస్సులు

వనపర్తి టౌన్, నవంబర్ 5: శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుందని వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన బస్సులను ఏర్పాటు చేసిందని, నూతన సూపర్ లగ్జరీ బస్సులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బస్సుల్లో టీవీ, సెల్‌ఫోన్ చార్జింగ్ సౌకర్యం ఉందని, ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంటవారు, సామాన్లు సర్దేందుకు ఒక వ్యక్తికి సీట్లు లేకున్న ప్రయాణించవచ్చని, బస్సును బుక్ చేసుకున్న గురుస్వామికి ఉచిత ప్రయాణ సౌకర్యం కలదని, పుణ్యక్షేత్రాలను సందర్శించుకునే వెసులుబాటు ఉందన్నారు. రాయితీతో కూడిన ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయని , భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు 9959226289, 7382828101 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.